శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 01 జనవరి 2023



జనసేనతో నా ప్రయాణం ...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవాకార్యక్రమాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు ఆశయాలకు ఆకర్షితురాలై సోషల్ మీడియాలో మరియు టీవీ డిబేట్లలో తనదైన శైలిలో ప్రత్యర్థులకు సమాధానాలిస్తూ... క్షేత్ర స్థాయిలో సైతం జనసేన పార్టీ సిద్ధాంతాలను నిరంతరం ప్రజలకు చేరవేయడానికి అహర్నిశలు కృషి చేస్తూ... పని చేసుకుంటూ పోతే గుర్తింపు అదే వస్తుందని నిరూపించి, ఒక సాధారణ వీరమహిళగా ప్రారంభించి

"చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ" గా బాధ్యతలను నిర్వర్తించి నేడు "జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి" గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాయలసీమ ప్రాంతం చిత్తూరు జిల్లాకు చెందిన "శ్రీమతి కీర్తన" గారితో ఈనాటి మన "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో శ్రీమతి కీర్తన జె.ఎస్.పి ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆమె మాటల్లోనే తెలుసుకుందాం..!

శతఘ్నిన్యూస్: నమస్కారం కీర్తన గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

కీర్తన: నమస్తే. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నేను కీర్తన. పుట్టింది, పెరిగింది కడపలో. నా భర్తది చిత్తూరు కావడం చేత 2011 నుంచి తిరుపతిలో ఉంటున్నాం. నా భర్త సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. నాకు ఇద్దరు కుమార్తెలు.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

కీర్తన: 2014లో పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి జనసేనని ఫాలో అవుతున్నాను. కానీ అప్పటికే నాకు చిన్న పాప ఉండడంతో సైలెంట్ జనసేన సపోర్టర్ గా ఉండాల్సి వచ్చింది.

సోషల్ మీడియా ద్వారా బలంగా నా గళాన్ని వినిపిస్తూ వచ్చాను. జనసైనికులకి ప్రియా జె.ఎస్.పి గా నేను బాగా పరిచయం. కానీ 2019 జనసేన పార్టీ ఓటమిని నేను జీర్ణించుకోలేక పోయాను. అప్పటినుండి గ్రౌండ్ లెవెల్ లో కావచ్చు, సోషల్ మీడియాలో కావచ్చు నేను క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాను. చిత్తూరు జిల్లాలో జరిగే ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యక్రమానికి హాజరవుతూ, ప్రజా సమస్యలపై నా గళాన్ని గట్టిగా వినిపిస్తూ పార్టీ కోసం 100% నిబద్ధతగా పనిచేస్తున్నాను. చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రెటరీగా నా బాధ్యతలను నిర్వర్తించాను. ప్రస్తుతం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్నాను.

శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

కీర్తన: మా నాన్న తరపున వాళ్లు రాజకీయాల్లో ఉన్నప్పటికీ నాకు దానిపై పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. కానీ చిరంజీవి గారు, పవన్ కళ్యాణ్ గారంటే అభిమానం. కళ్యాణ్ గారి పైనున్న నా అభిమానాన్ని తారాస్థాయికి తీసుకెళ్లి మాత్రం నా భర్త. రాజకీయాల్లోకి రావడానికి నాకు ఏకైక స్ఫూర్తి కళ్యాణ్ గారు. కోట్లాదిమంది ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ గారు, తన అన్న చిరంజీవి గారు రాజకీయాల్లోకి వచ్చి ఇబ్బంది పడినప్పటికీ, ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో తను కంఫర్ట్ జోన్ లో ఉండకుండా ప్రజా సేవ చేస్తున్న తీరు నన్ను కదిలించింది. కళ్యాణ్ గారు లాంటి అద్భుతమైన నాయకుడి పార్టీలో పనిచేయాయలన్న సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చాను.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 01 జనవరి 2023



శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?

కీర్తన: లీడర్షిప్ ఈజ్ నాట్ ఎ గుడ్ ఎలక్షన్స్, ఇట్ ఈజ్ ఎబౌట్ నెక్స్ట్ జెనరేషన్. పాతిక కేజీల బియ్యం కోసం కాదు, యువతకు పాతిక సంవత్సరాల బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి వచ్చిన కళ్యాణ్ గారి నాయకత్వం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ముఖ్యంగా ప్రజా సమస్యల పట్ల స్పందించే గుణం, ప్రత్యర్థి ఎంతటి వాడైనా ఎదురు తిరిగే గుండె ధైర్యం, ప్రతి విషయం పట్ల ఆయనకున్న అపార జ్ఞానం నాకు నచ్చిన అంశాలు. కళ్యాణ్ గారి దగ్గరికి ఎవరైనా ఏదైనా సమస్యను తీసుకెళ్తే దానికి త్వరితగతిన స్పందిస్తారు. మనం చూస్తున్నాం, కొంతమంది నాయకుల దగ్గరికి ప్రజలు చిన్న చిన్న సమస్యలు తీసుకెళ్లినా, నేను త్వరలో ముఖ్యమంత్రి అవుతాను అప్పుడు మీ సమస్యలు తీరుస్తాను అంటారు. కానీ కళ్యాణ్ గారు అలా కాదు.

శతఘ్ని న్యూస్: జనసేన సిద్ధాంతాలపై మీ అభిప్రాయం?

కీర్తన: ప్రకృతిని, సమాజాన్ని ఎంతో అధ్యయనం చేస్తే కానీ ఇలాంటి సిద్ధాంతాలు రావని నా బలమైన నమ్మకం. ఈ సిద్ధాంతాల వెనుక కళ్యాణ్ గారి విశేష పుస్తక పఠనం, ప్రజా సమస్యల పట్ల ఆయన పడుతున్న నిరంతర అవిశ్రాంత పోరాటం కారణం కావచ్చు.
కులాలను కలిపే ఆలోచన, మతాల ప్రస్తావన లేని రాజకీయం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను కాపాడేతత్వం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతి అక్రమాలపై పోరాటం మరియు పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం, వేటికవే ప్రత్యేకం. బహుశా ఇలాంటి సిద్ధాంతాలు ప్రపంచంలో ఏ పార్టీకి ఉండవేమో.

శతఘ్ని న్యూస్: తిరుపతి నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

కీర్తన: తిరుపతి నియోజకవర్గంలో కళ్యాణ్ గారు పోటీ చేస్తే 100% భారీ మెజారిటీతో గెలుస్తారు. కళ్యాణ్ గారే కాక జనసేన తరపున ఎవరు పోటీ చేసినా మాదే విజయం. 2009లో చిరంజీవి గారు ప్రజారాజ్యం నుంచి ఇక్కడే గెలిచారు. 2014లో జనసేన పార్టీ మద్దతు ఇచ్చిన టిడిపి గెలిచింది. 2019లో 10,000 కు పైగా ఓట్లు వచ్చాయి. 2024 లో కచ్చితంగా తిరుపతి జనసేనదే.

శతఘ్ని న్యూస్: మీరు జనసేన తరపున మీ గళాన్ని వినిపించేపుదు పార్టీ నుండి కాని ప్రజల నుండి కాని ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందా? వస్తే ఎలాంటివి?

కీర్తన: నేను 2019 నుండి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నాను. అప్పటినుండి నేను ఇంటా బయట ఇబ్బందులు ఎదుర్కొన్నాను. సోషల్ మీడియాలో చాలా బూతు పోస్టులు పెట్టారు. మానసికంగా కృంగిపోయాను. ఎవరెస్ట్ శిఖరం లాంటి కళ్యాణ్ గారే, ఆయన వ్యక్తిత్వంలో కాలి గోటికి కూడా పనికిరాని వారితో నానా మాటలు పడుతున్నప్పుడు నాలాంటి కార్యకర్తకి ఇది ఎంతలే అనుకొని నన్ను నేను సముదాయించుకునేదాన్ని. మరియు నా కష్ట సమయంలో నా వెంట ఉన్న జనసైనికుల ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరువలేను.

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలురైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

కీర్తన: ఆత్మహత్య చేసుకున్న 3 వేలమంది కౌలు రైతులకు కళ్యాణ్ గారు లక్ష చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే పలుదపాలలో కళ్యాణ్ గారు వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇది కాక, ఆయన కొంతమంది కౌలు రైతుల పిల్లల చదువు బాధ్యతలు కూడా తీసుకున్నారు. ఇంకొక గొప్ప విషయం ఏమిటంటే ఈ భరోసా యాత్రలో కళ్యాణ్ గారు తన సొంత డబ్బు ఖర్చు పెడుతున్నా, స్టేజీలపై ఎక్కడా కానీ జనసేన జెండా కనిపించదు. అది కళ్యాణ్ గారి వ్యక్తిత్వం

శతఘ్ని న్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

కీర్తన: జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను, నెరవేర్చని హామీలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ జనసేన పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను. ముఖ్యంగా, 2024 లో కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేసేలా మా కార్యాచరణ ఉంటుంది.

శతఘ్ని న్యూస్: జనవాణి కార్యక్రమంపై మీ అభిప్రాయం చెప్పండి?

కీర్తన: జగన్ గారి ప్రభుత్వం మేము ప్రజలకు అంతా చేసేసాం. రాష్ట్రం అద్భుతంగా ఉంది. సంక్షేమం అందరికి అందుతోంది. ఉద్యోగాలు అందరికీ ఇచ్చేశాం అని గొప్పలు చెప్పుకుంటొంది. కానీ అది ఒట్టి మాటలే అని ప్రజావాణి ద్వారా తేటతెల్లమవుతుంది. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీల ద్వారా ఒక మాట చెప్పగలను. యువత, వృద్ధులు, ఉద్యోగులు, ముస్లిం క్రిస్టియన్ సోదరులు, బీసీలు ఇలా ఏ ఒక్కరు జగనన్న ప్రభుత్వం పై సంతృప్తిగా లేరు.

శతఘ్ని న్యూస్: పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 01 జనవరి 2023

కీర్తన: తిరుపతి వరదల సమయంలో చాలా ప్రాంతాలలో భోజనం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. వరద బాధిత రాజంపేట పరిసర ప్రాంతాలలో నాదెండ్ల మనోహర్ గారితో పాటు పర్యటన చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని దాతల సాయంతో ఆర్థిక సహాయం మరియు నిత్యవసర సభ్యులు పంపిణీ చేయడం జరిగింది. టీటీడీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై మరియు పలమనేరు నియోజకవర్గంలో మెస్సా అనే మైనార్టీ బాలిక బలవన్మరణంపై పోరాటం చేసాము.

శతఘ్ని న్యూస్: పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది..! దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

కీర్తన: మనం చూస్తున్నాం కళ్యాణ్ గారు యాత్రకి వారాహి రెడీ అనేసరికి కేడీలందరూ అప్పుడే ముప్పేట దాడి మొదలుపెట్టారు. వారి బెదురు చూస్తుంటే అర్థమవుతుంది కళ్యాణ్ గారి యాత్ర ఎలా ఉండబోతుందో. ముఖ్యంగా జగనన్న ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలు, ప్రజలకు చేసిన మోసాలపై నిప్పుల వర్షం కురిపించబోతున్నారు. వారాహిపై జనసేనాని యాత్ర – ప్రత్యర్థులపై దండయాత్ర, 2024 ఎన్నికలలో జనసేన విజయానికి నాంది పడే యాత్ర.

శతఘ్ని న్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

కీర్తన: ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక్క ఛాన్స్ అన్న జగన్ గారికి 2019లో అద్భుత మెజారిటీ ఇచ్చారు కానీ వారి ఆశలను, ఆశయాలను చేరుకోవడంలో జగన్ గారు 98.4% విఫలం అయ్యారు. సిపిఎస్ రద్దు, పించన్ల తొలగింపు, ప్రభుత్వ ఉద్యోగుల జీతం, యువతకు ఉద్యోగాలు, రైతుల కష్టాలు, నియంత్రణ లేని నిత్యవసర వస్తువులు ఇలా అన్ని విషయాలలోనూ విఫలం చెందింది. ఏ ఒక్క వర్గ ప్రజలు సంతృప్తిగా లేరు. అందుకే, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పుడు కళ్యాణ్ వైపు చూస్తున్నారు. రెండు చోట్ల ఓడినా, ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, నిజాయితీ మరియు సొంత డబ్బులను ప్రజలకు ఖర్చుపెట్టిన అంశాలు ఓటర్లను కళ్యాణ్ గారి వైపు చూసేలా చేశాయి.

శతఘ్ని న్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? దీనిపై మే అభిప్రాయం?

కీర్తన: కళ్యాణ్ గారు ఒకసారి మాట్లాడుతూ నాకు చానల్స్ లేదు జనసైనికులే నా చానల్స్ అని చెప్పారు. అది ముమ్మాటికీ నిజం. సోషల్ మీడియా పుణ్యమా అని ప్రత్యర్థులు జనసేన పార్టీపై చేస్తున్న అవాస్తవాలను తిప్పి కొడుతున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ మరియు ఇంటర్నెట్ సదుపాయం ఉండడంతో ఈ డిజిటల్ మీడియాని సమర్థవంతంగా వాడుకొని ప్రింట్ మరియు టీవీ మీడియా చేస్తున్న విషపు ప్రచారాలను అధిగమిస్తాము. మరియు కొన్ని మీడియా చానల్స్ నిజానిజాలు ప్రజలకు చూపించడం మాకు ఊరట నిచ్చే అంశం.

శతఘ్ని న్యూస్: రాయలసీమ బిడ్డగా మీరు జగన్ గారిని అభిమానించకుండా పవన్ గారిని ఎందుకు అభిమానిస్తారు?

కీర్తన: రాయలసీమ బిడ్డ కాబట్టే ఇక్కడి పరిస్థితులు నాకు తెలుసు. ఎందరో నాయకులు రాయలసీమ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రులు అయినా ఇక్కడి నుంచి వలసలు ఆగడం లేదు. పొట్ట చేత పట్టుకుని గల్ఫ్ కి వెళ్తున్నారు లేక పక్క రాష్ట్రాలకి వెళ్తున్నారు. ఇవి ఆగాలంటే నిబద్ధత ఉన్న కళ్యాణ్ గారి వల్లనే అవుతుంది. కళ్యాణ్ గారికి ఇక్కడ రాయలసీమ ప్రాంతం పైన పూర్తి అవగాహన ఉంది. గతంలో కూడా ఆయనతో ఒకసారి ఇక్కడ సమస్యల మీద చర్చించాను. పవన్ కళ్యాణ్ గారి వల్లే మా ప్రాంతం పూర్తిగా బాగుపడుతుందని పూర్తి నమ్మకం నాకు ఉంది.

శతఘ్ని న్యూస్: అధికార ప్రతినిధిగా ఉన్న మీకు రాబోవు రోజుల్లో కళ్యాణ్ గారు ఇంకా ఉన్నతమైన పదవి ఏదైనా అప్పగిస్తే మీరు సంసిద్ధంగా ఉన్నారా?

కీర్తన: సాధారణ గృహిణిగా ఉండిపోవాల్సిన నేను కళ్యాణ్ గారి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి ఈరోజు ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్నాను. భవిష్యత్తులో కళ్యాణ్ గారు నాపై ఏ బాధ్యత అప్పగించినా ఇదే నిబద్ధతతో, నా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతాను.

శతఘ్ని న్యూస్: శతఘ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

కీర్తన: జనసేన పార్టీ యొక్క ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేర్చడంలో మీరు చేస్తున్న కృషి అభినందనీయం. మరియు నిస్వార్థంగా పనిచేస్తున్న మాలాంటి ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా బలం

ఆదివారం, 01 జనవరి 2023



శతఘ్ని న్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

కీర్తన: మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రజలారా! 2024 ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమైనది. మీకు కళ్యాణ్ గారి రూపంలో అభివృద్ధితో కూడిన సంక్షేమం అందించే నాయకుడు ఉన్నాడు. ఒక్కసారి మీ అమూల్యమైన ఓటును జనసేనకు వేసి మిమ్మల్ని మీరే గెలిపించుకుంటారని ఆశిస్తూ మీ కీర్తన.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు కీర్తన గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.